


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక :10 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం15 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :10 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 15 SEPTEMBER 2024 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*

# జగన్ ఐదేళ్ల పాలనే అతి పెద్ద విపత్తు...

## చంద్రబాబు ప్రజలను గట్టెక్కించారు: నాదెండ్ల మనోహర్

- గత జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ప్రజలకు ఇబ్బందులు వచ్చాయన్న నాదెండ్ల
- ప్రజలను ఆదుకోకపోగా ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని మండిపాటు
- పేపర్లు చేతిలో పట్టుకుని ఊగిపోతే లీడర్ కాలేదని ఎద్దేవా



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ పై ఏపీ పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వరదలు, వర్షాలతో భారీ నష్టం వాటిల్లిందని, లక్షలాది మంది ప్రజలు ముంపు బారిన పడ్డారని... ఇలాంటి సమయంలో ప్రభుత్వంపై జగన్ విమర్శలు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఒక మాజీ ముఖ్యమంత్రిగా క్షేత్ర స్థాయిలో ప్రజలను ఆదుకోకపోగా ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని మండిపడ్డారు. జగన్ ఐదేళ్ల పాలనే రాష్ట్రానికి అతి పెద్ద విపత్తు అని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 74 ఏళ్ల వయసులో తన అనుభవంతో విపత్తు నుంచి ప్రజలను గట్టెక్కించారని కొనియాడారు. గత జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం, పాపాల వల్లే ఈరోజున ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని నాదెండ్ల విమర్శించారు. పిఠాపురంకు వెళ్లి పది పేపర్లను చేతిలో పెట్టుకుని పెద్ద జ్ఞానిలా జగన్ హడావుడి చేశారని ఎద్దేవా చేశారు. ప్రజలను ఆదుకోవాలన్న ఆలోచన జగన్ కు ఉందా? అని ప్రశ్నించారు. మూడు నెలల కూటమి పాలన చూసి జగన్ తట్టుకోలేకపోతున్నారని అన్నారు. ఏనాడైనా జగన్ జేబులో నుంచి లక్ష రూపాయలు సామాన్యుడికి సాయం చేశారా? అని నాదెండ్ల ప్రశ్నించారు. సీఎంగా ఉన్నప్పుడు పరదాలు కప్పుకుని ప్రజలకు కనిపించకుండా జగన్ తిరిగారని... అధికారం పోయిన తర్వాత ఇప్పుడు మళ్లీ జనాల్లోకి వచ్చారని దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో విపత్తులు వచ్చినప్పుడు పవన్ కల్యాణ్ ఏనాడూ విమర్శలు చేయలేదని చెప్పారు. నాయకుడు అంటే చంద్రబాబు, పవన్ లాగా స్పందించే మనసు ఉండాలని అన్నారు. పేపర్లు చేతిలో పెట్టుకుని ఊగిపోతే జగన్ లీడర్ అనిపించుకోలేరని చెప్పారు. చంద్రబాబు ప్రతిరోజు నాలుగు సార్లు వరదల్లో తిరిగారని... జగన్ ఏరోజైనా ప్రజల కోసం పని చేశారా? అని ప్రశ్నించారు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా ఎగుమతి చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు.

## విజయసాయిరెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారు

- వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం భరత్, పల్లా రాజీనామా చేయాలన్న విజయసాయి
- గతంలో విజయసాయి ఎందుకు రాజీనామా చేయలేదన్న గంటా
- స్టీల్ ప్లాంట్ పై చంద్రబాబు దృష్టి సారించారని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:**విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో గతంలో గంటా శ్రీనివాసరావు రాజీనామా చేసిన విధంగానే... ఇప్పుడు విశాఖ టీడీపీ ఎంపీ భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ రాజీనామా చేయాలంటూ విజయసాయిరెడ్డి చేసిన

వివరాలు 2లో..

## పోర్ట్ బ్లెయిర్ పేరు మార్పుపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ స్పందన



- హృదయ పూర్వకంగా స్వాగతిస్తున్నట్టు ప్రకటన
- వలసపాలనకు ప్రతిబింబంగా ఉన్న పేరు మార్పు నిర్ణయంపై కేంద్రానికి ప్రశంస
- వలస వారసత్వం ప్రభావం నుంచి భవిష్యత్ తరాలను సంరక్షిస్తుందంటూ వ్యాఖ్య

వివరాలు 2లో..

## జగన్ చెప్పిందే కరెక్ట్



ఏలేరు వరదలు మ్యాన్ మేడ్ మిస్టేక్ అన్న జగన్

కరెక్టే.. అది జగన్ మేడ్ మిస్టేక్ అన్న సోమిరెడ్డి

వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లి ముద్దులు పెట్టారని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:**ఏలేరు వరదలు ప్రకృతి వైపరీత్యం కాదని, మ్యాన్ మేడ్ మిస్టేక్ అని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

వివరాలు 2లో..

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీశైలం మల్లన్నకు చోటు



- శ్రీశైలం మల్లన్న ఆలయానికి అరుదైన పురస్కారం
- ఆలయ విస్తీర్ణం, ఆలయంలోని నంది విగ్రహానికి ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు
- ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్న ఆలయ ఈవో పెద్దిరాజు

**పెన్ పవర్ డెస్క్:**జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. శ్రీశైలం ఆలయ విస్తీర్ణం, అలాగే ఆలయంలోని నంది విగ్రహనికి ఉన్న చరిత్ర, పురాతన

వివరాలు 2లో..

## విశాఖలో రజనీకాంత్ సినిమా షూటింగ్... స్పాట్ కు సమీపంలో అగ్ని ప్రమాదం



- కూలీ చిత్రంలో నటిస్తున్న రజనీకాంత్
- విశాఖలో కంటైనర్ టెర్మినల్ సమీపంలో చిత్రీకరణ
- నౌక వద్ద చెలరేగిన మంటలు
- కూలీ సెట్స్ పై ఆందోళన

**పెన్ పవర్ డెస్క్:**దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ' ప్రస్తుతం విశాఖపట్నంలో చిత్రీకరణ జరుపుకుంటోంది. అయితే, ఈ సినిమా షూటింగ్ స్పాట్ కు సమీపంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. శాఖ బీచ్ రోడ్డులోని కంటైనర్ టెర్మినల్ వద్ద చిత్రీకరణ జరుగుతుండగా... ఓ కార్గో షిప్ లిథియం అయాన్ బ్యాటరీల లోడుతో పోర్టు వద్దకు వచ్చింది. ఆ నౌక వద్ద మంటలు చెలరేగడంతో 'కూలీ' సెట్స్ పై ఆందోళన నెలకొంది. కంటైనర్ టెర్మినల్ కు చాలా దగ్గరగా

వివరాలు 2లో..

## ఐపీఎస్ ఆఫీసర్లలో అరెస్ట్ భయం..

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ నెల్లూరు, సెప్టెంబర్ 14:** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం దూకుడు పెంచుతోంది? గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన కొందరు అధికారులు, ఐపీఎస్ ఆఫీసర్ల చుట్టూ ఉచ్చు బిగించిన సర్కార్? ఆయా కేసుల్లో నిందితుల అరెస్టు దిశగా అడుగులు వేస్తోంది. అందరూ రాష్ట్ర స్థాయిలో ఉన్నతాధికారులే

వివరాలు 2లో..




## ఏలేరు, బుడమేరు ముంపు పాపం జగన్ దేనని తేలిపోయింది

- నిన్న పిఠాపురం నియోజకవర్గంలో జగన్ పర్యటన
- ఏలేరు ప్రాజెక్టు గురించి ప్రశ్నించిన మీడియా
- జగన్ వివరణపై విమర్శలు గుప్పించిన దేవినేని ఉమా
- ఏలేరు పనులు చేయలేదని జగన్ ఒప్పుకున్నాడని వెల్లడి

వివరాలు 2లో..



## అలాంటి పరిస్థితే వస్తే పదవులకు రాజీనామా చేస్తాం

- విశాఖ స్టీల్ ప్లాంట్ లో ముడిసరుకు కొరత!
- ఒక ఫర్నేస్ ను మూసివేశారంటూ కథనాలు
- నిన్న మరో ఫర్నేస్ నిలిపివేస్తున్నారంటూ వార్తలు
- ఆందోళనకు దిగిన కార్మికులు
- కార్మికులకు మద్దతు పలికిన టీడీపీ రాష్ట్ర చీఫ్ పల్లా శ్రీనివాసరావు



**పెన్ పవర్ డెస్క్:**విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణ, మూసి వేత ఎట్టి పరి స్థితుల్లోనూ జరగవని ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీని వాసరావు స్పష్టం చేశారు. ఒకవేళ అలాంటి పరిస్థితే వస్తే పదవులకు రాజీనామా చేస్తామని అన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికులు ఆందోళన చెందవద్దని పల్లా సూచించారు.

వివరాలు 2లో..

## వైసీపీ ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డికి నోటీసులు



- టీడీపీ కార్యాలయంపై దాడి కేసు
- తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డికి మంగళగిరి పోలీసుల నోటీసులు
- మధ్యాహ్నం విచారణకు రావాలంటూ స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డికి మంగళగిరి రూరల్ పోలీసులు నోటీసులు జారీ చేశారు. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు రావాలని నోటీసుల్లో స్పష్టం చేశారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో

వివరాలు 2లో..

## చంద్రబాబు, వైఎస్‌తోనే కొట్లాడాం... రేవంత్ రెడ్డి ఓ చిట్టినాయుడు

- చరిత్రలో రేవంత్ రెడ్డిలాంటి సీఎంలను చాలామందిని చూశామన్న కేటీఆర్
- కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్యలతో పోలిస్తే రేవంత్ చాలా చిన్నోడని విమర్శ
- హైదరాబాద్ భాషలో రేవంత్ రెడ్డి ఓ బుల్లెబ్బాయ్ అని చురక

**పెన్ పవర్ డెస్క్:**తాము చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డి వంటి వారితోనే కొట్లాడామని, కానీ వారికింద రేవంత్ రెడ్డి ఓ చిట్టినాయుడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన కేటీఆర్... ఆయనను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. "చరిత్రలో నీలాంటి పనికిమాలిన ముఖ్యమంత్రులు... నీలాంటి తలమాసిన ముఖ్యమంత్రులు మస్తుగ (ఎంతోమంది) వచ్చారు... మస్తుగ పోయారు. పెద్దపెద్దవాళ్లతో కొట్లాడాం. చంద్రబాబుతో

వివరాలు 2లో..



ఎడిటర్ వ్యూ

# రాహుల్ గ్రాఫ్ పెరుగుతోందా...

పొలిటికల్ సెన్సేషన్. ఫైర్ బ్రాండ్ పాలిటిక్స్‌కు కేరాఫ్. అతని ప్రతి మాట ఇప్పుడో పెద్ద సంచలనం. తానిచ్చే ప్రతి స్టేట్‌మెంట్ చర్చనీయాంశమే. గడ్డుకాలం అయిపోయింది. సీన్ మారింది. ఇప్పుడు రాహుల్ గాంధీ మాట్లాడే ప్రతీమాటకు బీజేపీ ఆలోచించి సమాధానం చెప్పే పరిస్థితి వచ్చేసింది. ఒకప్పుడు రాహుల్ ఏ కామెంట్ చేసినా లైట్ తీసుకున్న కమలనాథులు ఇప్పుడు ప్రతీ చిన్న మాటకు కౌంటర్ ఇవ్వడం లేకపోతే సంజాయిషీ ఇచ్చుకుంటున్నారు. అంతలా కమలం పార్టీ కళ్లలో నలుసులా మారారు రాహుల్ గాంధీ.అమెరికా పర్యటనలో రాహుల్ చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి. మోదీ, ఖీూ టార్గెట్‌గా విమర్శల దాడి పెంచుతున్నారు. మోదీ అంటే విద్వేషం లేదంటూనే మాటల బాణాలు ఎక్కుపెడుతున్నారు. యూఎస్ టూర్‌లో రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలు కాంట్రవర్సీ అవుతున్నాయి. సిక్కులు భారతదేశంలో తలపాగా పెట్టుకోవడానికి, గురుద్వారాకు వెళ్లడానికి అనుమతించబోతున్నారా లేదా అనేదానిపై పోరాటం అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం సిక్కులకే కాదు, అన్ని మతాలకు సంబంధించిన విషయమంటూ కామెంట్ చేశారు రాహుల్.2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత పీఎం మోదీ పట్ల ఉన్న భయం పోయిందంటున్నారు రాహుల్. ఎన్నికల తర్వాత ఏదో మార్పు వచ్చిందని.. అంతకముందు ప్రధాని మోదీ భయానక వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నించారన్నారు. వివిధ ఏజెన్సీలు, మీడియా, ఐటీ చిన్న, మధ్య తరహా వ్యాపారాల్లో కూడా భయాన్ని కల్పించే ప్రయత్నం జరిగిందన్నారు. కానీ అవేమీ పని చేయలేదని.. అందరిలో భయం మాయమైందంటున్నారు. మోదీ ప్రభావం తగ్గిపోయిందని.. 56 ఇంచుల ఛాతీ, దేవుడితో ప్రత్యక్ష సంబంధం అంతా పోయిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ.రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ సీరియస్‌గా రియాక్ట్ అవుతోంది. విదేశీ గడ్డపై భారత్ పరువు తీసేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని.. సిక్కుల ఊచకోతకు ఎవరు కారణమో రాహుల్ సమాధానం చెప్పాలంటూ ప్రశ్నిస్తోంది. లోక్‌సభలో ప్రతిపక్ష హోదాలో ఉన్న రాహుల్ బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకోవాలంటూ సూచిస్తున్నారు కమలనాథులు.సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై కూడా విమర్శలు చేశారు రాహుల్. ఎన్నికలు పారదర్శకంగా జరిగినట్లు తాను భావించట్లేదని.. ఫేర్ ఎలక్షన్ జరిగితే బీజేపీకి 240 సీట్లు కూడా వచ్చేవి కావంటున్నారు రాహుల్. ఆర్థిక అండతో పాటు ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఏం కావాలో అదే చేసిందని.. తమ బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసి ప్రచారంపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారన్నారు రాహుల్. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమేననే చర్చకు తావిచ్చినట్టయింది. రిజర్వేషన్ల కొనసాగింపుపై తన విధానపరమైన నిర్ణయం ఏమిటో రాహుల్ గా?ంధీ చెప్పకనే చెప్పారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇది- దేశ సామాజిక సమతౌల్యాన్ని దెబ్బ తీస్తుందని, రిజర్వేషన్ల వల్ల లబ్ధి పొందుతున్న వారి విస్తృత ప్రయోజనాలకు విఘాతంలా పరిణమిస్తుందనే ఆందోళనలకు తెర తీసినట్టయింది. జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు దీనిపై స్పందించాయి. రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టాయి. నిజానికి- రిజర్వేషన్లతో కాంగ్రెస్ పార్టీకి సంక్లిష్టమైన సంబంధం ఉంది. రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో తరచుగా అట్టడుగు వర్గాల ఛాంపియన్‌గా నిలుస్తుంటుంది. చరిత్రను నిశితంగా పరిశీలించగలిగితే మాత్రం కొన్ని లోపాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయనడంలో సందేహాలు అక్కర్లేదు. వైసీపీలో యాంకర్ శ్యామలకు కీలక పదవి: రోజాతో సమాన హోదా రిజర్వేషన్ల విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు, తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ విస్తృతమైన ప్రయోజనాలను అమలు చేయడానికి వెనుకాడారు. అనంతరం ఇందిరా గాంధీ పదవీకాలం కూడా కీలకమైన రిజర్వేషన్ల విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభిప్రాయాలు ఉన్నాయి. మాజీ ప్రధాని, రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ ఓబీసీలను మూర్ఖులుగా అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.అగ్రరాజ్యం అమెరికాకు వెళ్లిన రాహుల్.. ఔఖీఎల మీటింగ్‌లో బీజేపీ తీరుపై తీవ్రస్థాయి విమర్శలు చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతోన్న రాహుల్ గ్రాఫ్.. ఔఖీఎల్లో వస్తున్న స్పందన చూసి బీజేపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. రాహుల్ ప్రతి మాటలో నిజం ఉందని.. బీజేపీ వ్యవస్థలను నాశనం చేసిందని.. దేశాన్ని ఆగం పట్టించిందని ఘాటుకు కౌంటర్ ఇస్తోంది హస్తం పార్టీ. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ యూఎస్ టూర్‌లో చేసిన వ్యాఖ్యలు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్‌గా డైలాగ్‌వార్‌కు తెరదీశాయి. ఇది ఎటు టర్న్ తీసుకుంటుందోనన్న చర్చ జరుగుతోంది.అమెరికా పర్యటనలోఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ దేశంలో రిజర్వేషన్ల విషయంతో పాటు పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విదేశాల్లో భారత్ కు వ్యతిరేకంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అమెరికాలో భారత దేశాన్ని కించపర్చేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు.. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్ పార్టీ నేతలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీకి ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నాను.. బీజేపీ ఉన్నంతకాలం దేశంలో రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరు. అదేవిధంగా దేశ భద్రతతో ఆటలాడలేరని అమిత్ షా అన్నారు. రాహుల్ గాంధీ ప్రతీసారి దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అమిత్ షా అన్నారు. ప్రాంతీయ వాదం, మతం, భాష పరంగా చీలకలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటన బయటపెట్టిందని అమిత్ షా అన్నారు.

# ఐపీఎస్ ఆఫీసర్లలో అరెస్ట్ భయం..

- మొదటి పేజీ తరువాయి
కావడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని టెన్షన్ ఎక్కువవుతోంది. ఇంతవరకు టీడీపీ కార్యాలయాలు, చంద్రబాబు నివాసంపై దాడి కేసుల్లోనే అరెస్టుల వరకు వెళ్లిన సర్కార్? ఇప్పుడు కుంభకోణాల తుట్టె కదపడంతో ఎవరెవరు అరెస్టు అవుతారనే ఉత్కంఠ పెరుగుతోంది.ముఖ్యంగా లిక్కర్ కేసులో బెవరేజస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి.. ఇసుక, మైనింగ్ అక్రమాల్లో గనులశాఖ రిటైర్డ్ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి టార్గెట్‌గా అడుగులు వేస్తున్నారు ఏసీబీ అధికారులు. ఇప్పటికే ఈ ఇద్దరిపై కేసులు నమోదు చేయగా, ఏ క్షణమైనా ఇద్దరినీ అరెస్టు చేయొచ్చనే టాక్ వినిపిస్తోంది. ఇసుక మైనింగ్‌లో 2 వేల 500 కోట్ల అవినీతి జరిగిందని వెంకట్‌రెడ్డిపై తాజాగా కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు? ఆయన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. ప్రస్తుతం వెంకట్‌రెడ్డి ఏసీబీ అధికారుల అదుపులోనే ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయనను అరెస్టు చేసినట్లు అధికారికంగా ఎప్పుడు ప్రకటిస్తారు? అంతవరకు ఆయన వద్ద ఏ కూపీ లాగుతున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు, నేతలు టెన్షన్ పడుతున్నట్లు చెబుతున్నారు.ఇలా అవినీతి కేసుల్లో ఇద్దరు మాజీ ఉన్నతాధికారులను టార్గెట్ చేసిన ప్రభుత్వం.. మరోవైపు బెజవాడ క్రైం స్టోరీపైనా సీరియస్‌గా ఫోకస్ చేసింది. ముంబై నటి కాదంబరి జెత్వానీని వేధింపులకు గురి చేశారని ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా, విశాల్ గున్నిపై కేసులు నమోదు చేశారు విజయవాడ పోలీసులు. ఈ కేసులో దిగువస్థాయి అధికారులైన ఇన్‌స్పెక్టర్లు, ఆ కింద స్థాయి అధికారులు అప్రూవర్‌లుగా మారడంతో ముగ్గురు ఐపీఎస్‌లకు వ్యతిరేకంగా పక్కా ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది.వాస్తవానికి ఐపీఎస్‌లపై చర్యలు తీసుకోవాలంటే చాలా ప్రొసీజర్ పాటించాల్సి వుంటుంది. ఆల్ ఇండియా సర్వీసు అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నా కేంద్రం అనుమతి తీసుకోవాల్సి వుంటుంది. దీంతో ఐపీఎస్‌లకు వ్యతిరేకంగా పక్కా ఆధారాలు సేకరిస్తోందట ప్రభుత్వం. బాధితురాలు కాదంబరి జెత్వాని ఫిర్యాదు తర్వాత కొన్ని ఆధారాలు సేకరించిన పోలీసులు.. మధ్యలో విజయవాడ వరదల వల్ల కొంత బ్రేక్ తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇప్పుడు వరద తగ్గుముఖం పట్టడంతో కేసు దర్యాప్తులో వేగం పెంచినట్లు సమాచారం.ఇప్పటికే రెండు సార్లు బాధితురాలు కాదంబరి జెత్వానీ నుంచి వాంగ్మూలం తీసుకున్న పోలీసులు? ఐపీఎస్‌లకు వ్యతిరేకంగా కీలక సాక్ష్యాధారాలు సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. బాధితురాలికి వ్యతిరేకంగా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ ఫిబ్రవరి 2న కేసు పెట్టగా, బాధితురాలిని అరెస్టుకు వెళ్లే అధికారుల కోసం అప్పటికి ఒక రోజు ముందుగానే విమాన టికెట్లు బుక్ చేసినట్లు తాజాగా గుర్తించారు పోలీసులు. దీంతో కుట్ర ప్రకారమే బాధితురాలిని అరెస్టు చేసేందుకు ఐపీఎస్ అధికారులు ప్రణాళిక రచించారని అనుమానిస్తోంది ప్రభుత్వం. ఈ ఆధారాలతో ఐపీఎస్‌లపై వేటు వేసేందుకు ఫైల్ సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేసులు తవ్వి తీస్తుండటం వల్ల.. గత ప్రభుత్వంలో కీలకంగా వ్యహరించిన అధికారులు హడలిపోతున్నారు. ప్రభుత్వ టార్గెట్‌లో ఉన్న అధికారుల వల్ల ఎవరికి ముప్పు వాటిల్లుతుందోననే టెన్షన్ పడుతున్నారు. ఒకరిద్దరిని లక్ష్యం చేసుకుని కేసులు పెట్టినా.. ఆ ఇష్యూతో సంబంధం లేని వారు కూడా ఇరుక్కుపోయే ప్రమాదం ఉండటంతో దిగువస్థాయి ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అటు వైసీపీ మాజీ ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశాలను సీరియస్‌గా పరిశీలిస్తున్నారు. ప్రభుత్వ అడుగులన్నీ తమను ఇరికించేందుకే అన్న అనుమానంతో ఉన్న నేతలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. ఒక దాని తర్వాత ఒకటిగా నమోదు చేస్తున్న కేసులతో ఇప్పటికే కొందరు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దాదాపు 90 రోజులుగా బయట ప్రపంచానికి కనిపించకుండా తిరుగుతున్నారు. ఇక తాజాగా మాజీ మంత్రి జోగి రమేశ్, వైసీపీ యువనేత దేవినేని అవినాశ్ కూడా అండర్ గ్రౌండ్‌కి వెళ్లిపోయారు. జోగి రమేశ్, అవినాశ్‌కు సుప్రీం తాత్కాలిక ఉపశమనం కల్పించినప్పటికీ, వారు ఇంకా డేంజర్ జోన్‌లోనే ఉన్నట్లు చెబుతున్నారు. మొత్తానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గమనిస్తే ముందుగా అధికారులను బుక్ చేసి ఆ తర్వాత నేతలను మూసేయాలని ప్లాన్ చేస్తున్నట్లు కనిపిస్తోందంటున్నారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందనే టెన్షన్ రోజురోజుకు పెరిగిపోతోంది.

## చంద్రబాబు, వైఎస్‌తోనే కొట్లాడాం...
# రేవంత్ రెడ్డి ఓ చిట్టినాయుడు

- మొదటి పేజీ తరువాయి
కొట్లాడాం... రాజశేఖర రెడ్డితో కొట్లాడాం... కిరణ్ కుమార్ రెడ్డితో, రోశయ్యతోనూ కొట్లాడాం... ఇలా ఎంతోమందితో తలపడ్డాం. వాళ్లందరికంటే కూడా నువ్వు (రేవంత్ రెడ్డి) చాలా చిన్నోడివి. నువ్వు చిట్టినాయుడివి. చాలా చిన్నవాడివి.
మా భాషలో... హైదరాబాద్ భాషలో చెప్పాలంటే నీలాంటి వాడిని బుల్లబ్బాయ్ అంటాం... నీలాంటి బుల్లెబ్బాయిలను... చిట్టినాయుడులను చాలా మందిని చూశాం. ఏం ఫరక్ పడేది లేదు. వెంట్రుక కూడా పీకలేవు కానీ, నాలుగు రోజులు ఏదో పైశాచిక ఆనందం. ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్నాను... నేనేదో పెద్దవాడిని అయ్యానని ఎగిరెగిరి పడుతున్నావ్.. కానీ రేవంత్ రెడ్డి అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. నీ దుష్టసంప్రదాయం నువ్వు పదవిలో నుంచి దిగిపోయాక నిన్ను వెంటాడుతుందని హెచ్చరిస్తున్నాను" అని మండిపడ్డారు.

**కౌశిక్ రెడ్డిని ఆలింగనం చేసుకున్న కేటీఆర్**

కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన కేటీఆర్ ఆయనను ఆలింగనం చేసుకొని... ఆప్యాయంగా పలకరించారు. టైగర్ కౌశిక్ భాయ్ అంటూ సంబోధించారు. అనంతరం బైపాస్ సర్జరీ చేయించుకున్న కౌశిక్ రెడ్డి మామ కృష్ణారెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# జగన్ చెప్పిందే కరెక్ట్

- మొదటి పేజీ తరువాయి
స్పందిస్తూ... జగన్ చెప్పింది కరెక్ట్ అని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జగన్ ఏమీ చేయలేదని... కాబట్టి అది జగన్ మేడ్ మిస్టేక్ అని చెప్పారు. భారీ వర్షాలతో ఏలేరు పొంగి ప్రవహించిందని... అయితే రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న జాగ్రత్తలతో ప్రాణనష్టం సంభవించలేదని సోమిరెడ్డి అన్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు 17 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తేనే కాకినాడ వరకు నీళ్లు వెళ్లాయని... ఇప్పుడు 42 వేల క్యూసెక్కుల నీరు వచ్చినా ముందు చూపుతో నష్టాన్ని నివారించగలిగామని చెప్పారు. జగన్ కు క్యూసెక్కులు, టీఎంసీలు అంటే తెలియదని... ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో అంటే తెలియదని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. ప్యాలెస్ లో కూర్చొని జగన్ పాలించారని... ఆయన హయాంలో ఇరిగేషన్, వ్యవసాయ శాఖలు నిర్వీర్యం అయిపోయాయని విమర్శించారు. అప్పటి జలవనరుల శాఖ మంత్రి డ్యాన్సులకు పరిమితమయ్యారని దుయ్యబట్టారు.
వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన జగన్ ముద్దులు పెడుతున్నారని విమర్శించారు. కేవలం వైసీపీ అనుచరులు ఉన్న ప్రాంతంలోనే జగన్ పర్యటించారని ఎద్దేవా చేశారు.

# పోర్ట్ బ్లెయిర్ పేరు మార్పుపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ స్పందన

**పెన్ పవర్ డెస్క్:** బ్రిటీష్ వలస పాలన నాటి పేర్లను మార్చే క్రమంలో కేంద్రపాలిత ప్రాంతమైన అండమాన్ నికోబార్ రాజధాని పోర్ట్‌బ్లెయిర్ పేరును శ్రీ విజయపురంగా మార్చుతూ కేంద్ర ప్రభుత్వం శుక్రవారం నాడు ప్రకటన చేసిన విషయం తెలిసిందే.ఈ ప్రకటనపై ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని పవన్ ప్రకటించారు. శతాబ్దాల పాటు దేశాన్ని అణచివేసిన వలసపాలనకు ప్రతిబింబంగా ఉన్న పేరును మార్చాలనే నిర్ణయం భారత్ సాధించిన విజయాలను మరింత గౌరవింప చేస్తుందని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఇది ప్రశంసనీయమైన చర్య అని కొనియాడారు. వలస వారసత్వం ప్రభావం నుంచి భవిష్యత్ తరాలను సంరక్షించడానికి ఈ నిర్ణయం దోహదపడుతుందని తాను నమ్ముతున్నట్టు పవన్ చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు.

# ఏలేరు, బుడమేరు ముంపు పాపం జగన్ దేనని తేలిపోయింది

**పెన్ పవర్ డెస్క్:** నిన్న పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించిన జగన్ ను మీడియా ఏలేరు ప్రాజెక్టు గురించి ప్రశ్నించింది. కాలువల అభివృద్ధి పనులు చేపట్టాలంటే క్రాప్ హాలిడే ప్రకటించాల్సి ఉంటుందని, పైగా ప్రాజెక్టులో నీరు పూర్తిస్థాయిలో ఉండడంతో రైతులు పంటలు పండించుకుంటారులే అనే ఉద్దేశంతో తాము క్రాప్ హాలిడే ప్రకటించలేదని జగన్ వివరణ ఇచ్చారు. అందువల్లే తమ హయాంలో ఏలేరు పనులు చేపట్టలేకపోయామని చెప్పారు.దీనిపై టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావు స్పందించారు. ఏలేరు, బుడమేరు పాపం జగన్ దేనని తేలిపోయిందని విమర్శించారు. చంద్రబాబు మొదలుపెట్టిన ఏలేరు ఆధునికీకరణ పనులు ఐదేళ్లలో తాము చేయలేదంటూ జగన్ ఒప్పుకున్నారని వెల్లడించారు. పురుషోత్తపట్నం లిఫ్ట్, బుడమేరు ఆధునికీకరణ పనులు సైతం ఆపేశారని ఉమా ఆరోపించారు.
చేసిన పాపం కప్పిపుచ్చుకోవడానికి అబద్ధాలు చెప్పడం, ఫేక్ ప్రచారాలు చేయడంలో జగన్ రెడ్డి గోబెల్స్ ను మించిపోయాడని విమర్శించారు. అన్నమయ్య ప్రాజెక్టు బాధితులను ఐదేళ్లు పట్టించుకోలేదని, చంద్రబాబు బాధితులకు అండగా ఉండడంతో జగన్ ఆందోళన చెందుతున్నాడని ఉమా ట్వీట్ చేశారు.

# వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీశైలం మల్లన్నకు చోటు

- మొదటి పేజీ తరువాయి
పరంగా, ఆధ్యాత్మికంగా, పౌరాణిక ప్రాముఖ్యత కల్గి ఉన్నందున ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఈ ఆలయానికి చోటు లభించింది. ఈ ఆలయానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ధ్రువీకరణ పత్రం అందింది. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, ఆలయ ఇవో పెద్ది రాజుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాయింట్ సెక్రటరీ అల్లాజీ ఎలియజర్ పత్రాన్ని అందజేశారు. గతంలోనూ ఈ దేవస్థానం ఏడు విభాగాలకు ఐఎస్ఓ ద్వారా ధ్రువీకరణ పత్రం అందుకుంది. ఇక, కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక అమ్మవారి ఆలయం నిత్యం భక్తుల రద్దీతో కిటకిటలాడుతుంటుంది. శివరాత్రి, ఉగాది ఉత్సవాల సమయంలో రికార్డు స్థాయిలో భక్తులు తరలి వస్తుంటారు.

# వైసీపీ ఎమ్మెల్సీలు తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డికి నోటీసులు

- మొదటి పేజీ తరువాయి
వైసీపీ నేతలు ఆరోపణలు ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. వైసీపీ నేతలు అరెస్ట్ భయంతో సుప్రీంకోర్టులో ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు.
ఈ నేపథ్యంలో, 41ఏ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చిన పోలీసులు... ఈ మధ్యాహ్నం విచారణకు రావాలని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో, వైసీపీ నేతలు తమ పాస్ పోర్టులను మంగళగిరి రూరల్ పీఎస్ లో అందజేయనున్నారు.

# విజయసాయిరెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి
ట్వీట్ పై గంటా మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా భరత్, పల్లా శాయశక్తులా కృషి చేస్తున్నారని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పల్లా శ్రీనివాసరావు ఆమరణదీక్షను కూడా చేపట్టారని గుర్తు చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తాను గతంలో స్పీకర్ ఫార్మాట్ లో రాజీనామా చేశానని... తన రాజీనామాను స్పీకర్ ఆమోదించడం కూడా జరిగిందని గంటా చెప్పారు. కానీ అప్పుడు విజయసాయిరెడ్డి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే స్టీల్ ప్లాంట్ పై సీఎం చంద్రబాబు దృష్టి సారించారని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కు కేంద్ర మంత్రి కుమారస్వామిని రప్పించారని... స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం కాదని కుమారస్వామి చెప్పారని తెలిపారు విజయసాయిరెడ్డి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. ఆయన రాజకీయాలు చేయాలనుకుంటే వేరేలా చేసుకోవడం మంచిదని సూచించారు. స్టీల్ ప్లాంట్ పై చిత్తశుద్ధి ఉంటే ఆనాడే రాజీనామా చేసి ఉంటే బాగుండేదని చెప్పారు.

# విశాఖలో రజనీకాంత్ సినిమా షూటింగ్... స్పాట్ కు సమీపంలో అగ్ని ప్రమాదం

- మొదటి పేజీ తరువాయి
షూటింగ్ జరుపుతుండడమే అందుకు కారణం.అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఈ ప్రమాదానికి దారితీసిన కారణాలను ఆరా తీస్తున్నారు.
రజనీకాంత్ ప్రధాన పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కూలీ' చిత్రంలో... టాలీవుడ్ కింగ్ నాగార్జున 'సైమన్' అనే పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ పాత్ర పోషిస్తున్నారు. ఇటీవలే 'కూలీ' చిత్రం నుంచి నాగార్జున లుక్ విడుదల కాగా, రెస్పాన్స్ అదిరిపోయింది. 'కూలీ' చిత్రంలో శ్రుతి హాసన్, ఉపేంద్ర, సత్యరాజ్ తదితరులు నటిస్తున్నారు.

## అలాంటి పరిస్థితే వస్తే పదవులకు
# రాజీనామా చేస్తాం

- మొదటి పేజీ తరువాయి
విశాఖ ఉక్కు పరిశ్రమలో ముడిసరుకు కొరత ఏర్పడిందంటూ యాజమాన్యం నిన్న ఒక ఫర్నెస్ ను నిలిపివేసినట్టు కథనాలు వచ్చాయి. ఇవాళ మరో ఫర్నెస్ ను కూడా నిలిపివేస్తుందన్న వార్తల నేపథ్యంలో, కార్మికులు ఆందోళనకు దిగారు. కార్మికుల ఆందోళనకు టీడీపీ ఎంపీ భరత్, పల్లా శ్రీనివాసరావు మద్దతు పలికారు. ఈ సందర్భంగానే పల్లా పైవిధంగా వ్యాఖ్యానించారు. కాగా, స్టీల్ ప్లాంట్ నష్టాలకు యాజమాన్యం చర్యలే కారణమని కార్మిక సంఘాల నేతలు ఆరోపించారు. ఒప్పంద కార్మికులకు గత నాలుగు నెలలుగా జీతాలు లేవని తెలిపారు.
విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి సహ సమన్వయకర్త జె.అయోధ్యరామ్ స్పందిస్తూ... 3 వేల మంది ఒప్పంద కార్మికులను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేయాలని 2 వేల మంది కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారని, మరో 500 మందిని ఇతర పరిశ్రమలకు పంపేందుకు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.

## భారత బౌలింగ్ కోచ్‌గా అవకాశం దక్కడంపై
# తొలిసారి స్పందించిన మోర్నీ మోర్కెల్

### ఫోన్ ముగిశాక సంతోషంలో 5 నిమిషాలపాటు కూర్చుండిపోయానని వెల్లడి
### మొదట తనలో తాను ఎంజాయ్ చేశానన్న దక్షిణాఫ్రికా మాజీ దిగ్గజం
### ఈ విషయం తొలుత తండ్రికి చెప్పానని వెల్లడి




భారత పురుషుల క్రికెట్ జట్టు బౌలింగ్ కోచ్‌గా దక్షిణాఫ్రికా పేస్ దిగ్గజం మోర్నీ మోర్కెల్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సారథ్యంలోని సహాయక కోచింగ్ సిబ్బందిలో ఒకడిగా సెప్టెంబరు 1న టీమిండియాతో కలిశాడు. తన కెరీర్‌లో ప్రత్యేక మైలురాయిగా నిలిచిపోనున్న ఈ సందర్భంపై మోర్కెల్ భావోద్వేగంగా స్పందించాడు.భారత జట్టు బౌలింగ్ కోచ్‌గా ఎంపికైనట్టు సమాచారం తెలిపిన ఫోన్ కాల్ ముగిశాక 5 నిమిషాలపాటు దాని గురించే ఆలోచిస్తూ కూర్చుండిపోయానని మోర్కెల్ వెల్లడించాడు. "ఆ తర్వాత మొదట మా నాన్నకు ఫోన్ చేశాను. నేను నా భార్య దగ్గరకు కూడా వెళ్లలేదు. సాధారణంగా తొలుత భార్యకే చెప్పాలని అంటుంటారు. కానీ నేను మా నాన్నతో మాట్లాడాను. కొన్నేళ్లుగా క్రికెట్ అభిమానిగా ఉన్న ఆయనకు ఏం జరగబోతోందనేది తెలుస్తుందనేది నా ఉద్దేశం. అందుకే ఆయనకు చెప్పాను. అది నాకు చాలా ప్రత్యేకమైన క్షణం" అని మోర్కెల్ వెల్లడించాడు."దాదాపు 5 నుంచి 7 నిమిషాల పాటు నేనొక్కడినే ఎంజాయ్ చేశాను. ఆ తర్వాత కుటుంబ సభ్యులతో పంచుకున్నాను. మంచి అవకాశం అని చెప్పాను. అన్నీ గడిచిపోయి ఇప్పుడు ఇక్కడ ఉన్నాను" అని అతడు ఆనందం వ్యక్తం చేశాడు.

ఈ అవకాశం కేవలం తనకు వృత్తిపరమైన విజయం మాత్రమే కాదని, తన కుటుంబానికి కూడా గర్వకారణమని వ్యాఖ్యానించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది.ఆటగాళ్లతో చక్కగా మమేకం అవ్వడం చాలా ముఖ్యమని, ఐపీఎల్‌లో కొందరు ప్లేయర్లతో పనిచేశానని, వారితో ఇప్పటికే కాస్త కనెక్ట్ అయ్యానని మోర్కెల్ తెలిపాడు. ఇకపై భారత శిబిరంలో ఉండి ఆటగాళ్లతో స్నేహపూర్వక బంధాన్ని ఏర్పరచుకోవడం కీలకమని అతడు అభిప్రాయపడ్డాడు.కాగా మోర్కెల్ 2006 నుంచి 2018 వరకు దక్షిణాఫ్రికాకు 12 ఏళ్లపాటు సుదీర్ఘకాలం ఆడాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి 247 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 544 వికెట్లు పడగొట్టాడు. ఇక, ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు గౌతమ్ గంభీర్‌తో కలిసి ఆడిన మోర్కెల్... గంభీర్ తో కలిసి లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ కోచింగ్ బృందంలో ఒకడిగా పనిచేశాడు.

# పాకిస్థాన్ గడ్డపైనే ఛాంపియన్స్ ట్రోఫీ.. మార్చేది లేదు: ఐసీసీ చీఫ్




వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్టాన్ ఆతిథ్యమివ్వనున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో తలపడేందుకు భారత జట్టు దాయాది దేశానికి వెళ్తుందా..! లేదా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ప్రభుత్వం అంగీకారం తెలిపితేనే టీమిండియా.. పాక్‌లో పర్యటిస్తుంది.. లేదంటే లేదు. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే, అది దాదాపు అసంభవమే. ఒకవేళ భారత జట్టు పాక్ పర్యటనకు నో చెప్తే, టోర్నీని మరొకచోటికి తరలిస్తారని వార్తలు రాగా.. ఐసీసీ స్పందించింది. పాకిస్థాన్‌లో జరగాల్సిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని తరలించే ఆలోచన లేదని ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జియోఫ్ అల్లార్డిస్ ఒక ప్రకటనలో తెలిపారు. యథాతథంగా పాక్ గడ్డపైనే టోర్నీ నిర్వహిస్తామని తేల్చి చెప్పాడు. దాంతో టోర్నీని మరొకచోటికి తరలిస్తారని వస్తున్న పుకార్లకు ఫుల్‌స్టాప్ పడింది.

**కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తేనే..**

ఈ విషయమై ఈ ఏడాది ప్రారంభంలోబీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తేనే భారత జట్టు పాకిస్థాన్ వెళ్తుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత ప్రభుత్వం ఏది చెబితే అది చేస్తామని వెల్లడించారు. భారత ప్రభుత్వ నిర్ణయమే తమ తుది నిర్ణయమని శుక్లా చెప్పారు.

**హైబ్రిడ్ మోడల్**

ఒకవేళ భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించకపోతే, హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహించాలని ఐసీసీ ప్లాన్ చేస్తోంది. అయితే, అందుకు పాక్ క్రికెట్ బోర్డు అంగీకరించాలి. ఈ విషయమై కొన్ని నెలలుగా బీసీసీఐ-ఐసీసీ-పీసీబీ చర్చలు జరుగుతూనే ఉన్నాయి. బయట నిర్వహించడానికి పీసీబీ అంగీకారం తెలిపితే, రోహిత్ సేన ఆడే మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరగనున్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది.

# పేస్‌తో భయపెట్టేలా వ్యూహాలు.. భారత్ - బంగ్లా తొలి టెస్టుకు ఎర్రటి పిచ్




భారత్-
బంగ్లాదేశ్ జట్ల మధ్య ప్రారంభం కానున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు సమయం దగ్గరపడుతోంది. మరో ఐదు రోజుల్లో ఈ సిరీస్ తెరలేవనుంది. ఇప్పటికే ఇరు దేశాల బోర్డులు తమ తమ జట్లను ప్రకటించగా.. ఆటగాళ్లు ప్రాక్టీస్‌లో తలమునకలై ఉన్నారు. తొలి టెస్టుకు చెన్నై, రెండో టెస్టుకు కాన్పూర్ ఆతిథ్యమివ్వనున్నాయి. ఇదిలావుంటే, చెన్నై గడ్డపై బంగ్లాదేశ్ బ్యాటర్లకు అడ్డుకట్ట వేసేందుకు టీమిండియా అదిరిపోయే వ్యూహాన్ని అనుసరిస్తోంది.

చెన్నై వేదికగా భారత్- బంగ్లా మధ్య జరగనున్న తొలి టెస్టుకు రెడ్ సాయిల్ పిచ్ సిద్ధం చేసినట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఎర్రమట్టి పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉండటంతో పాటు పేసర్లకు అనుకూలిస్తుంది. ఈ నిర్ణయంతో బంగ్లాదేశ్ జట్టుకు కఠిన సవాళ్లు ఎదురు కానున్నాయి. నిజానికి బంగ్లాదేశ్ జట్టు స్వదేశంలో ఎక్కువగా బ్లాక్ సాయిల్ పిచ్‌పై ఆడుతుంది. నల్లటిమట్టి పిచ్‌లు బ్యాటింగ్‌కు ప్రతికూలంగా, స్పిన్‌కు అనుకూలిస్తాయి. అలాంటిది వారిని ఇప్పుడు రెడ్ సాయిల్ పిచ్‌తో ఇబ్బంది పెట్టనున్నారు. పేస్‌కు అనుకూలించే ఎర్ర మట్టి పిచ్‌పై బుమ్రాను ఎదుర్కోవడం బంగ్లా బ్యాటర్లకు కష్టమైన పనే.

**ఫలితం వచ్చేనా..!**

ఎర్రమట్టి పిచ్‌లో బంకమట్టి చాలా తక్కువగా ఉంటుంది. దాంతో మొదటి రెండు రోజులు బౌన్స్ ఎక్కువ ఉంటుంది. ఇది సీమర్లకు అనుకూలం. రోజులు గడిచేకొద్దీ పిచ్‌పై పగుళ్లు ఏర్పడతాయి. చివరి రెండు రోజులు స్పిన్నర్లకు అనుకూలించనుంది. ఈ మ్యాచ్‌లో ఫలితం వచ్చే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. భారత త్రయం బుమ్రా, జడేజా, అశ్విన్‌లను ఎదుర్కోవడం బంగ్లా బ్యాటర్లకు అంత సులువైన పైని కాదు.

త్వరలో భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024 జరగనుంది. ఇందులో భాగంగా ఇరు జట్ల మధ్య ఐదు టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. బహుశా ఈ పర్యటనను దృష్టిలో ఉంచుకుని భారత్- బంగ్లా తొలి టెస్టుకు ఎర్రమట్టి పిచ్ ఎంపిక చేసిండొచ్చు.

**టెస్టు సిరీస్ షెడ్యూల్**

**తొలి టెస్టు: సెప్టెంబర్ 19 నుంచి సెప్టెంబర్ 23 వరకు (చెన్నై)**

**రెండో టెస్టు: సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1 వరకు (కాన్పూర్)**

# డబుల్ ఇస్మార్ట్ దెబ్బకు నితిన్ సినిమా కూడా!



యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం వెంకీ కుడుముల దర్శకత్వంలో రాబిన్ హుడ్ మూవీ చేస్తున్నారు. అలాగే వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తమ్ముడు మూవీ తెరకెక్కుతోంది. ఈ రెండు సినిమాలపై నితిన్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. భీష్మ తర్వాత నితిన్ కి సాలిడ్ హిట్ పడలేదు. దీంతో రాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలతో సక్సెస్ లు అందుకొని తన మార్కెట్ పెంచుకోవాలని నితిన్ భావిస్తున్నారు. ఈ రెండు చిత్రాల తర్వాత టాలెంటెడ్ డైరెక్టర్ విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో మూవీ చేయడానికి నితిన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. %ూశ్రీంశీ =ఝం% - భార్య ముందు పరువు పోయింది.. నటుడి ఆవేదన! ఈ సినిమా ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ నిరంజన్ రెడ్డి నిర్మించడానికి ముందుకొచ్చారు. ఈ సినిమా ఏకంగా 80 కోట్ల బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా చేయాలని విక్రమ్ కె కుమార్ భావిస్తున్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్ తో మూవీ కథ సిద్ధం చేసారంట. విక్రమ్ కె కుమార్, నితిన్ కాంబినేషన్ లో 2012లో ఇష్క్ మూవీ వచ్చింది. ఫ్లాప్ లతో ఉన్న నితిన్ కి ఇష్క్ మంచి సక్సెస్ ఇచ్చి మరల లైన్ లోకి తీసుకొచ్చింది. అయితే నిరంజన్ రెడ్డి రీసెంట్ గా డబుల్ ఇస్మార్ట్ థియాట్రికల్ రైట్స్ ని భారీ ధరకి కొనుగోలు చేశారు. ఈ మూవీ డిజాస్టర్ కావడంతో ఏకంగా 40 కోట్ల వరకు నష్టం వచ్చిందంట. ఈ నేపథ్యంలో దీంతో ఈ సినిమా నిర్మాణం భారం అవుతుందని డ్రాప్ అయ్యారంట. దీంతో ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ ని సుధాకర్ చెరుకూరి టేకప్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో ఈ సినిమాకి సంబందించిన అఫీషియల్ ప్రకటన వచ్చే ఛాన్స్ ఉందంట. %ూశ్రీంశీ =ఝం% - 'వెనం: ది లాస్ట్ డ్యాన్స్' ట్రైలర్: గగుర్పొడిచే విన్యాసాలు సుధాకర్ చెరుకూరి ప్రస్తుతం మోక్షజ్ఞ హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మూవీ చేయబోతున్నాడు. అలాగే నాని, శ్రీకాంత్ ఓదేల కాంబినేషన్ లో మరో సినిమాని చేస్తున్నారు. నితిన్ ప్రస్తుతం చేస్తోన్న రెండు సినిమాలు కంప్లీట్ అయిన తర్వాత విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో మూవీని స్టార్ట్ చేసే అవకాశం ఉందంట. మేగ్జిమమ్ 2025లో ఈ సినిమా పట్టాలు ఎక్కొచ్చని ఇండస్ట్రీలో అనుకుంటున్నారు. ఇక డబుల్ ఇస్మార్ట్ నష్టం కారణంగా నిరంజన్ రెడ్డి హనుమాన్ సీక్వెల్ నిర్మణ బాధ్యతల నుంచి కూడా తప్పుకున్నారనే ప్రచారం నడుస్తోంది. బడ్జెట్ పరిధి పెరిగిపోవడంతో మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాని టేకప్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం నిరంజన్ రెడ్డి సాయి ధరమ్ తేజ్ తో చేస్తోన్న మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమా కూడా భారీ బడ్జెట్ తోనే తెరకెక్కుతోంది.





రుహానీ శర్మ ట్రెడిషన్ లుక్ స్లేస్

దక్ష నాగర్కర్ ఎరుపు రంగులో దేవదూతలా మెరుస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com